ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 13-9-2025 సంపుటి : 1 సంచిక :91 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## 'భారత్ మీద 100 శాతం టారిఫ్‌లు విధించండి'

ఇప్పటి వరకు కూడా మోదీ నా చిరకాల మిత్రుడు..
త్వరలోనే చర్చల ద్వారా ఇరు దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గి..ఇరు దేశాలకు ఆమోదయోగ్యం అయిన నిర్ణయం వెలువడే అవకాశం ఉందని ప్రకటించి... భారత్‌పై తన వైఖరిని వెల్లడించారు



భారత్ మీద ట్రంప్ వైఖరి గంటకో విధంగా మారుతుంది. ఇప్పటి వరకు కూడా మోదీ నా చిరకాల మిత్రుడు.. త్వరలోనే చర్చల ద్వారా మిగతా 2లో

## ఆయన అహంకారం వల్లే ఓడాము

బైడెన్ రెండోసారి పోటీ చేయడం అవివేకమన్న కమలా హారిస్

అది ఆయన వ్యక్తిగత అహంకారంతో తీసుకున్న నిర్ణయమని ఆరోపణ

'107 డేస్' పేరుతో రాసిన తన ఆత్మకథలో సంచలన విషయాల వెల్లడి



అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌పై మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ సంచలన ఆరోపణలు చేశారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో ఆయన మళ్లీ పోటీ చేయాలని తీసుకున్న నిర్ణయం అత్యంత బాధ్యతారహితమైనదని, అది దేశ సేవ కన్నా ఆయన వ్యక్తిగత అహంకారం, ఆశయం వల్ల మిగతా 2లో

## 'దేవుడి ఆస్తిని 99ఏళ్ళు లీజుకు ఇస్తారా..? ఇదేం దోపిడి చంద్రబాబు'



- వైఎస్ జగన్‌ను తిట్టిన పట్టాభికి దేవుడి ఆస్తులను అక్రమంగా కట్టబెట్టారు.
- దేవుడి ఆస్తిని 99ఏళ్ళ లీజుకు ఇస్తారా..? కలెక్టర్ స్థాయి వ్యక్తి ఇలాంటి నిర్ణయం తీసుకోవచ్చా?. దేవుడి ఆస్తులను దొంగలకు దోచిపెడతారా? అంటూ చంద్రబాబుపై మాజీ మంత్రి పేర్నినాని ఆగ్రహం వ్యక్తం చేశారు.
- చంద్రబాబు ఆఫీస్ నుంచి టైప్‌చేస్తే బీజేపీ వాళ్ళు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. మిగతా 2లో

## సీఎం అంటే కామన్ మ్యాన్..

# మీరూ అదే పాటించండి

ప్రభుత్వ విజయానికి మీరే కీలకం

కలెక్టర్లే నా టీమ్.. ప్రజలే ప్రథమం

డయేరియా బాధితులకు మెరుగైన వైద్యం అందించండి

ఎక్కడా ప్రాణ నష్టం జరగలేదని, వదంతులు నమ్మవద్దు

విజయవాడలో డయేరియా కేసులు ఒక్కసారిగా పెరగడం సంచలనం రేపింది.

కొత్తగా నియమితులైన జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం

మానవీయ కోణంలో, ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయాలని సూచన

అసత్య ప్రచారాలను వెంటనే తిప్పికొట్టాలని అధికారులకు ఆదేశం

జిల్లాల కొత్త కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ప్రభుత్వ విజయాల్లో కలెక్టర్లే కీలకమని సీఎం వ్యాఖ్యానించారు.

తన ఆలోచనలు, అంచనాలు అందుకొని బెస్ట్ పెర్ఫామెన్స్ ఇవ్వాలని సూచించారు

సీఎం అంటే కామన్ మ్యాన్ అని చెబుతున్నా.. మీరూ అదే పాటించండన్నారు.

అన్నింటికీ రూల్స్ కాదు.. మానవీయ కోణంలో పనిచేయాలని తెలిపారు.

ఫేక్ ప్రచారాలు పెనుసవాల్ గా మారాయని.. రియల్ టైమ్‌లో కలెక్టర్లు స్పందించాలని సూచించారు.

"30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎందరో అధికారులతో పనిచేశాను. కానీ ఈసారి కలెక్టర్ల ఎంపికకు గతంలో ఎన్నడూ లేనంతగా కసరత్తు చేశాను. ప్రజలు మనపై భారీ అంచనాలతో ఉన్నారు. వారి ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత మనపై ఉంది. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే మీ పనితీరే ముఖ్యం. మీరే నా టీమ్. పనిచేస్తే ప్రోత్సాహం ఉంటుంది, ఫలితాలు రాకపోతే మాత్రం ఉపేక్షించేది లేదు" అని స్పష్టం చేశారు.



అమరావతి: జిల్లాల కొత్త కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ విజయాల్లో కలెక్టర్లే కీలకమని సీఎం వ్యాఖ్యా నించారు.తన ఆలోచనలు, అంచనాలు అందుకొని బెస్ట్ పెర్ఫామెన్స్ ఇవ్వాలని సూచించారు. సీఎం అంటే కామన్ మ్యాన్ అని చెబుతున్నా.. మీరూ అదే పాటించండన్నారు. అన్నింటికీ రూల్స్ కాదు.. మానవీయ కోణంలో మిగతా 2లో

## రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు

# అక్టోబర్ 31 వరకు అవకాశం

స్మార్ట్ రేషన్ కార్డుల్లోని తప్పుల సవరణకు అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వం
గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తుల స్వీకరణ
గడువులోపు కార్డులు అందని వారికి నవంబర్ 1 నుంచి రిజిస్టర్ పోస్టులో పంపిణీ
రేషన్ షాపుల్లో సమస్యలపై క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఫిర్యాదు చేసే సౌకర్యం
రాష్ట్రంలో 96 శాతానికి పైగా కార్డులకు ఈకేవైసీ పూర్తి చేసినట్టు వెల్లడి
వరుసగా మూడు నెలలు రేషన్ తీసుకోకుంటే కార్డు తాత్కాలికంగా రద్దు



రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తున్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులలో తప్పులుంటే సరిచేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. కార్డుదారులు తమ పేర్లు, చిరునామాలు లేదా ఇతర వివరాల్లో ఏవైనా మార్పులు చేసుకోవాలనుకుంటే అక్టోబర్ 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. గడువులోగా ఈ సవరణలన్నీ ఉచితంగా చేసుకోవచ్చని ఆయన తెలిపారు. విజయవాడలోని సివిల్ సప్లైస్ భవన్‌లో మిగతా 2లో

## నేను జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేయడం లేదు



- తాను పోటీ చేయడం లేదని స్పష్టం చేసిన ఎమ్మెల్యే
- టిక్కెట్ ఎవరికి కేటాయించినా పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని వెల్లడి
- కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం సరైన అభ్యర్థిని ఎంపిక చేస్తుందన్న నాగేందర్

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అధిష్ఠానం సరైన మిగతా 2లో

## భావ ప్రకటన స్వేచ్ఛ ప్రాథమిక హక్కు

ఆ హక్కుకు ఎవరూ విఘాతం కలిగించలేరు

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ స్పష్టీకరణ

సోషల్ మీడియా అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి రాదు

అది పూర్తిగా కేంద్రం పరిధిలో ఉంటుంది

ఆ చట్టానికి సవరణ చేస్తే దాన్ని న్యాయస్థానంలో సవాల్ చేశారు.. దాన్ని నియంత్రించేలా రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయడం సాధ్యం కాదు



ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ (భావ ప్రకటనా స్వేచ్ఛ) అందరికీ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, ఆ హక్కుకు ఎవరూ విఘాతం కల్పించలేరని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడియా ప్రతినిధులు మిగతా 2లో

## అనంతపురం సభతో

# వైకాపా దుకాణం మూతపడినట్లే

సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభతో జగన్‌కు దిమ్మతిరిగింది

'సూపర్ 6.. సూపర్ హిట్' సభకు ప్రజలు పెద్దఎత్తున మద్దతు పలికారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.

అనంతపురం సభతో వైకాపా దుకాణం మూతపడినట్లే అని చెప్పారు.



అమరావతి: 'సూపర్ 6.. సూపర్ హిట్' సభకు ప్రజలు పెద్దఎత్తున మద్దతు పలికారని మిగతా 2లో

## రాజీనామా ప్రసక్తే లేదు.. ఏం చేసుకుంటారో చేసుకోండి



- ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేది లేదని స్పష్టం చేసిన రాజాసింగ్
- ఏం చేసుకుంటారో చేసుకోండంటూ ఎమ్మెల్యే వ్యాఖ్య
- బీజేపీలో కొందరు నేతలు పదవుల కోసం చూస్తూ మాట్లాడటం లేదన్న రాజాసింగ్
- పార్టీ తప్పు చేస్తే మాత్రం తాను ఎదురుతిరుగుతానని వెల్లడి

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎమ్మెల్యే పదవికి మిగతా 2లో

## విద్యార్థుల ఆరోపణలపై

# ప్రభుత్వం స్పందించాలి

ఇందిరమ్మ రాజ్యమంటే ఇళ్లు కూల్చడమే..: కేటీఆర్

కాంగ్రెస్‌కు ఓటువేస్తే మీ ఇళ్లను కూల్చడానికి లైసెన్స్ ఇచ్చినట్టే

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆ పార్టీకి బుద్ధి చెప్పండి

బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్

గ్రూప్-1 పోస్టుల కోసం భారీగా డబ్బులు చేతులు మారాయని పలువురు విద్యార్థులు చేస్తున్న ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, దీనిపై తగిన విచారణ జరగాల్సిన అవసరం ఉందని భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.

గ్రూప్-1 పోస్టులను కాంగ్రెస్ మంత్రులు, ముఖ్యమంత్రి కార్యాలయం అమ్ముకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని, ఈ మేరకు పలువురు విద్యార్థులు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి కష్టపడి, తమ విలువైన సమయాన్ని వెచ్చించి పోటీ పరీక్షలు రాసిన తెలంగాణ యువత నమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేసిందని మండిపడ్డారు.

గ్రూప్-1 పరీక్షను మళ్లీ తాజాగా, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీలో చేరలేదనే అక్కసుతో బీఆర్ఎస్ కార్యకర్త సర్దార్ ఇంటిని కూల్చేశారు.

దీంతో ఆయన మానసికంగా కుంగిపోయి ఆత్మహత్య చేసుకున్నాడు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎలాగైనా గెలవాలని కాంగ్రెస్ అడ్డదారులు తొక్కుతోంది.

తమకు ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు ఆపివేస్తామంటూ ప్రజలను బెదిరిస్తోంది.

హైదరాబాద్: గ్రూప్-1 పోస్టుల కోసం భారీగా డబ్బులు చేతులు మారాయని పలువురు విద్యార్థులు చేస్తున్న ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, మిగతా 2లో

రాహుల్‌గాంధీని తీవ్రంగా వ్యతిరేకించే బీజేపీ పార్టీని రేవంత్‌రెడ్డి తన పార్టీగా భావిస్తున్నారని, కాంగ్రెస్ భావజాలానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ప్రజలు గమనించాలి. తెలంగాణాలో కాంగ్రెస్‌కు ఓటువేస్తే పీఎం నరేంద్ర మోదీ, బీజేపీకి ఓటు వేసినట్లే. రాష్ట్ర చరిత్రలో తొలిసారి మైనార్టీ మంత్రి ప్రభుత్వంలో లేరంటే.. మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే గౌరవం ఏమిటో గుర్తించాలి.



## బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుంది



- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేస్తుంటే.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం అడ్డుకుంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- హైదరాబాద్‌లోని మంత్రి పొంగులేటి నివాసంలో కాంగ్రెస్ నేతలు సమావేశం అయ్యారు. మిగతా 2లో

వార్తలు
జాతీయ తెలుగు దినపత్రిక
13-09-2025

## 'భారత్ మీద 100 శాతం టారిఫ్‌లు విధించండి'

ఇరు దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గి..ఇరు దేశాలకు ఆమోదయోగ్యం అయిన నిర్ణయం వెలువడే అవకాశం ఉందని ప్రకటించి... భారత్‌పై తన వైఖరిని వెల్లడించారు. అదే ట్రంప్ ఇప్పుడు మాత్రం టారిఫ్‌ల అంశంలో యూటర్న్ తీసుకున్నారు. భారత్ మీద 100 శాతం టారిఫ్‌లు విధించాలని సూచించారు. ఆ వివరాలు..భారత్ రష్యా వద్ద చమురు కొనుగోలు చేస్తూ.. ఉక్రెయిన్ మీద యుద్ధానికి పరోక్షంగా సహకరిస్తుందంటూ ఆరోపణలు చేస్తోన్న ట్రంప్.. ఈ అంశంలో భారత్ మీద ఒత్తిడి తెచ్చేందుకు అదనపు సుంకాలు విధించి.. మొత్తం 50 టారిఫ్‌లు అమలు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే.. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తోన్న ట్రంప్.. రష్యా మీద మరింత ఒత్తిడి తీసుకువచ్చేందుకు గాను.. కొత్త వ్యూహాన్ని అమలు చేసేందుకు సిద్ధంగా ఎన్నారు. ఈక్రమంలోనే ఇండియా, చైనాతో పాటు ఆయా దేశాల దిగుమతుల మీద 100 శాతం సుంకాలు విధించాలని యూరోపియన్ యూనియన్(ఈయూ) దేశాలకు ట్రంప్ సూచనలు చేశారని తెలుస్తోంది. ఫైనాన్షియల్ టైమ్స్ ఈ అంశాన్ని పేర్కొన్నట్లు పలు మీడియా సంస్థలు కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈక్రమంలో మాస్కో మీద ఆంక్షలు విధించే అంశంపై చర్చించేందుకు గాను సీనియర్ అమెరికన్, ఈయూ అధికారులు వాషింగ్టన్‌లో సమావేశమయినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో భాగంగా ట్రంప్ కాన్ఫరెన్స్ కాల్‌లో ఈయూ అధికారులతో మాట్లాడారు. రష్యా మీద ఆర్థికంగా ఒత్తిడి తెచ్చేందుకు గాను భారత్, చైనాలపై 100 శాతం సుంకం విధించాలని ట్రంప్ ఈయూకి సూచించినట్లు తెలుస్తోంది. చమురు కొనుగోలు ఆపుతామనే వరకు ఈ టారిఫ్‌లను కొనసాగించాలన్నారు. మేం ఇప్పటికే ఇలా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈయై భాగస్వాములతో కలిసి ముందుకు వస్తే.. దీన్ని అమలు చేద్దాం అని అమెరికన్ అధికారి ఒకరు తెలిపారు.

## ఆయన అహంకారం వల్లే ఓడాము

తీసుకున్న నిర్ణయమని తీవ్రంగా విమర్శించారు. తన ఆత్మకథ '107 డేస్'లో ఆమె వెల్లడించిన ఈ విషయాలు ఇప్పుడు అమెరికా రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ పుస్తకంలోని కొన్ని కీలక భాగాలను 'ది అట్లాంటిక్' పత్రిక ప్రచురించింది.ఒకప్పుడు బైడెన్‌కు అత్యంత విధేయురాలిగా ఉన్న కమలా హారిస్ ఇప్పుడు ఆయనపై ఇంత తీవ్ర స్థాయిలో విమర్శలు చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. "అది జో, జిల్ దంపతుల నిర్ణయం అని మేమంతా ఒక మంత్రంలా పఠించాం. మేమంతా హిప్నటైజ్ అయినట్టుగా ప్రవర్తించాం. వెనక్కి తిరిగి చూసుకుంటే అది ఆయన చేసిన అతి పెద్ద అవివేకమనిపిస్తోంది" అని కమలా హారిస్ తన పుస్తకంలో పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు ప్రమాదంలో ఉన్నప్పుడు, ఒక వ్యక్తి అహంకారానికి, ఆశయానికి అంత ప్రాధాన్యం ఇవ్వాల్సింది కాదని ఆమె అభిప్రాయపడ్డారు.తాను ఉపాధ్యక్షురాలిగా ఉన్నందున పోటీ నుంచి తప్పుకోమని బైడెన్‌కు సలహా ఇవ్వలేని క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నానని కమల తెలిపారు. "ఒకవేళ నేను ఆ సలహా ఇచ్చి ఉంటే అది నా స్వార్థం కోసమే అని, అధికార దాహంతోనే అలా చెప్పానని ఆయన భావించేవారు. నా సలహాను ఒక విషపూరితమైన నమ్మకద్రోహంగా చూసే ప్రమాదం ఉంది" అని ఆమె రాశారు.

## 'దేవుడి ఆస్తిని 99ఏళ్ళు లీజుకు ఇస్తారా..?.. ఇదేం దోపిడి చంద్రబాబు'

తాడేపల్లి: వైఎస్ జగన్‌ను తిట్టిన పట్టాభికి దేవుడి ఆస్తులను అక్రమంగా కట్టబెట్టారు. దేవుడి ఆస్తిని 99ఏళ్ళు లీజుకు ఇస్తారా..? కలెక్టర్ స్థాయి వ్యక్తి ఇలాంటి నిర్ణయం తీసుకోవచ్చా?. దేవుడి ఆస్తులను దొంగలకు దోచిపెడతారా? అంటూ చంద్రబాబుపై మాజీ మంత్రి పేర్నినాని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు ఆఫీస్ నుంచి టైప్‌చేస్తే బీజేపీ వాళ్ళు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. విజయనగరంలో రఘురాముడి తలను ధ్వంసం చేసింది కూటమి సభ్యుడు. నారసింహుడి రథం దహనం కేసు సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశాం. అంతర్వేదిలో దగ్ధమైన రథాన్ని పునర్‌నిర్మించింది వైఎస్ జగన్.ఈ సందర్భంగా రాష్ట్రంలో బీజేపీ,టీడీపీ కలిసి చేసే పాపాలను మర్చిపోదామా?. తిరుమలలో వేయికాళ్ల మండపాన్ని ధ్వంసం చేసిన ఘటనను మర్చిపోదామా. తిరుచానూరులో వారాహి అమ్మవారిని ధ్వంసం చేసిన వారిని మర్చిపోదామా?. కాశీనాయన క్షేత్రాన్ని కూల్చిన ఘటనను మర్చిపోదామా? గోదావరి పుష్కరాల్లో మరణాలను మర్చిపోదామా?' అని ప్రశ్నిస్తూ.. తన ప్రెస్‌మీట్‌ను కొనసాగించారు.టీడీపీ హయాంలో ధ్వంసమైన ఆలయాలను వైఎస్ జగన్ నిర్మించారు. విజయవాడలో 200 ఆలయాలను చంద్రబాబు హయాంలో కూల్చేశారు. ఓటుకు నోటు కేసు నుంచి బయటపడేందుకు ఆలయాలను కూల్చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక,గ్రావెల్,మట్టి దోచేసి ఇప్పుడు దేవుడు ఆస్తులను కూడా దోచ్చేస్తున్నారు. వైఎస్ జగన్‌ను తిట్టిన పట్టాభికి దేవుడి ఆస్తులను అక్రమంగా కట్టబెట్టారు. దేవుడి ఆస్తులను దొంగలకు దోచిపెడతారా? అంటూ చంద్రబాబుపై మాజీ మంత్రి పేర్నినాని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నేను జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేయడం లేదు

అభ్యర్థిని ఎంపిక చేస్తుందని మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు.ఆదర్శనగర్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దానం మాట్లాడారు.ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలవడం చాలా ముఖ్యమని దానం నాగేందర్ అన్నారు. అక్కడి నుంచి పోటీ చేయనున్నట్లు వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. అవన్నీ ఊహాగానాలేనని స్పష్టం చేశారు. టికెట్ ఎవరికి కేటాయించినా పార్టీ గెలుపుకోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు.జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తాను పోటీ చేస్తానంటూ వస్తున్న వార్తలపై మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించారు. తాను అక్కడి నుంచి పోటీ చేయడం లేదని ఆయన స్పష్టం చేశారు. అవన్నీ కేవలం ఊహాగానాలేనని ఆయన కొట్టిపారేశారు. టిక్కెట్ ఎవరికి కేటాయించినా పార్టీ గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

## రాజీనామా ప్రసక్తే లేదు.. ఏం చేసుకుంటారో చేసుకోండి

ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీనామా చేయబోనని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరేమి చేసుకుంటారో చేసుకోండంటూ తీవ్రంగా స్పందించారు. తన రాజకీయ వైఖరిపై వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.తనను వరుసగా మూడుసార్లు గోషామహల్ నియోజకవర్గ ప్రజలే గెలిపించారని అన్నారు. రాష్ట్రస్థాయి బీజేపీ తనకు ఏ విధమైన మద్దతు ఇవ్వలేదని విమర్శించారు. ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా ఇచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు. తాను చెప్పిన మాటల్లో ఏమైనా తప్పు ఉందా అంటే బీజేపీ కార్యకర్తలను అడిగి తెలుసుకోవచ్చునని అన్నారు.కొంతమంది పార్టీ పెద్దలకు భయపడి ఏమీ అనలేకపోతుండవచ్చునని రాజాసింగ్ అన్నారు. వారికి పదవి భయం ఉండవచ్చునని, కానీ తనకు ఎలాంటి పదవి ఆశ లేదని స్పష్టం చేశారు. తాను చేసే ప్రతి వ్యాఖ్య కార్యకర్తలకు మద్దతుగా ఉంటుందని అన్నారు.తన వైఖరి భిన్నంగా ఉంటుందని రాజాసింగ్ స్పష్టం చేశారు. పార్టీ పెద్దలు ఎప్పుడు తప్పు చేసినా, తాను కచ్చితంగా ఎదురు తిరిగి ప్రశ్నిస్తానని ఆయన వెల్లడించారు. పార్టీ ప్రయోజనాల కంటే ప్రజల శ్రేయస్సే తనకు ముఖ్యమని, అందుకోసం ఎవరితోనైనా పోరాడతానని ఆయన పేర్కొన్నారు.తనకు ఢిల్లీ పెద్దలు తరుచూ ఫోన్ చేసి మాట్లాడుతారని, తనకు అధిష్ఠానం పెద్దల ఆశీర్వాదం ఉందని ఆయన అన్నారు. వాళ్లను కలిసి పార్టీలో జరిగిందంతా చెబుతానని వ్యాఖ్యానించారు.

## బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుంది

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేస్తుంటే.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం అడ్డుకుంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని మంత్రి పొంగులేటి నివాసంలో కాంగ్రెస్ నేతలు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి బీసీ విజయోత్సవ బహిరంగ సభ విజయవంతం కోసం జనసమీకరణ ఏర్పాట్లపై చర్చించామని తెలిపారు. 42శాతం బీసీ రిజర్వేషన్లతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. బహుజన వర్గాల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో పేదలకు ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్లు కూడా ఎందుకు ఇవ్వలేదని తెలంగాణ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రశ్నించారు. ఆలేరు నియోజకవర్గానికి 3700 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని తెలిపారు. ప్రజా పాలనతో, బీర్ల ఫౌండేషన్ సహకారంతో పేదలకు ప్రోత్సాహం ఇస్తున్నామని వివరించారు.

## ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం

భారతదేశ 15వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఈ రోజు బాధ్యతలు చేపట్టారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అత్యంత వైభవంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయన చేత పదవీ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా సహా పలువురు మంత్రులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు హాజరయ్యారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మాజీ ఉపరాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. అలాగే ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. రాజీనామా చేసిన తర్వాత ధన్‌ఖడ్ బహిరంగంగా కనపడడం ఇదే తొలిసారి.ఇటీవల జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా బరిలోకి దిగిన రాధాకృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఆయన గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం ఆ రాష్ట్ర గవర్నర్‌గా గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.చిన్న వయసులోనే ఆర్‌ఎస్‌ఎస్ భావజాలానికి ఆకర్షితులైన రాధాకృష్ణన్, తన 16వ ఏటనే రాజకీయాల్లోకి ప్రవేశించారు. తమిళనాడు బీజేపీలో కార్యదర్శిగా, అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 1998, 1999 లోక్‌సభ ఎన్నికల్లో కోయంబత్తూర్ నుంచి రెండుసార్లు ఎంపీగా గెలుపొందారు. తన అనుచరులు ఆయన్ను 'తమిళనాడు మోదీ' అని పిలుచుకుంటారు. మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టడానికి ముందు ఆయన జార?ండ్ గవర్నర్‌గా, తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ సేవలు అందించారు.

## సీఎం అంటే కామన్ మ్యాన్.. మీరూ అదే పాటించండి

పనిచేయాలని తెలిపారు. ఫేక్ ప్రచారాలు పెనుసవాల్ గా మారాయని.. రియల్ టైమ్‌లో కలెక్టర్లు స్పందించాలని సూచించారు.విజయవాడలో డయేరియా కలకలం రేగింది. న్యూరాజరాజేశ్వరిపేటలో పలువురు అస్వస్థతకు గురయ్యారు.చవితి భోజనాల్లో ఫుడ్‌పాయిజన్ కారణంగా వారంతా అస్వస్థతకు గురైనట్లు అధికారులు చెబుతున్నారు. మం చినీటి కలుషితమైందని స్థానికులు అంటున్నారు. దీంతో వెంటనే ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు ఇంటింటి సర్వే ద్వారా నీటి శాంపిల్స్ సేకరిస్తున్నారు. అస్వస్థతకు గురైన బాధితులను మంత్రి నారాయణ, ఎమ్మెల్యే బోండా ఉమ పరామర్శించారు. డయేరియా ప్రబలిన ప్రాంతాల పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులను కలెక్టర్ లక్ష్మీశ పరామర్శించారు.22 మంది డిశ్చార్జ్ అయ్యారని, 41 మందికి చికిత్స అందిస్తున్నాం అని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. 91549 70454 కంట్రోల్ రూమ్ ఏర్పాటు ఏర్పాటు చేశామని రాజరాజేశ్వరి పేటలో 24 గంటల వైద్యసేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కాగా న్యూ రాజరాజేశ్వరి పేటలో బుధవారం వాంతులు, విరేచనాలతో ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అయితే వీరిలో నాగమణి అనే మహిళ మృతి చెందారు. మరో 22 మందికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. మంచినీటి కాలుష్యమే స్థానికులు చెబుతున్నారు. రెండు రోజుల నుంచి వాంతులు, విరేచనాలతో బాధపడుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర పరిపాలనలో నూతనోత్సాహం నింపే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక అడుగులు వేస్తున్నారు. జిల్లా స్థాయి అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టించేలా కొత్త కలెక్టర్లకు నేడు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ విజయానికి కలెక్టర్లే కీలకమని, వారు తన ఆలోచనలకు అనుగుణంగా పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

కలెక్టర్లే నా టీమ్.. ప్రజలే ప్రథమం

రాష్ట్రంలోని 12 జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించిన నేపథ్యంలో, గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎందరో అధికారులతో పనిచేశాను. కానీ ఈసారి కలెక్టర్ల ఎంపికకు గతంలో ఎన్నడూ లేనంతగా కసరత్తు చేశాను. ప్రజలు మనపై భారీ అంచనాలతో ఉన్నారు. వారి ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత మనపై ఉంది. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే మీ పనితీరే ముఖ్యం. మీరే నా టీమ్. పనిచేస్తే ప్రోత్సాహం ఉంటుంది, ఫలితాలు రాకపోతే మాత్రం ఉపేక్షించేది లేదు" అని స్పష్టం చేశారు."సీఎం అంటే కామన్ మ్యాన్ (సామాన్యుడు). మీరు కూడా అదే స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. అహంకారం, ఈగోలకు తావివ్వకుండా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి. అన్నింటికీ నిబంధనలు, రూల్స్ అని చూడకుండా మానవీయ కోణంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది" అని చంద్రబాబు హితవు పలికారు. తన గత పాలన అనుభవాలను గుర్తుచేసుకుంటూ, "1995లో సీఎంగా ఉన్నప్పుడు చాలా కఠినంగా వ్యవహరించేవాడిని. విపత్తుల సమయంలో అధికారుల కంటే ముందు నేనే క్షేత్రస్థాయిలో ఉండేవాడిని. ఆ తర్వాత, హుద్‌హుద్ తుపాను సమయంలో విశాఖలో 10 రోజులు మకాం వేశాను. నాయకులు రిస్క్ తీసుకున్నప్పుడే మంచి ఫలితాలు వస్తాయి" అని అన్నారు.ప్రస్తుతం సోషల్ మీడియా యుగంలో అసత్య ప్రచారాలు పెనుసవాలుగా మారాయని, వాటిని మొదటి గంటలోనే గుర్తించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కలెక్టర్లకు సూచించారు. ప్రజాప్రతినిధులకు ఇవ్వాల్సిన గౌరవం ఇస్తూ, వారు చెప్పిన అంశాల్లో మంచి చెడులను విశ్లేషించి ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పనులను చేపట్టాలని 'పొలిటికల్ గవర్నెన్స్' ప్రాముఖ్యతను వివరించారు.

జలవనరులపై ప్రత్యేక దృష్టి.. ప్రాజెక్టుల పూర్తికి గడువు

ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ జలవనరుల శాఖపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో నీటి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఒక్క ఏడాది వర్షాలు తక్కువగా ఉన్నా ఇబ్బందులు రాకుండా సమర్థవంతమైన నీటి నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. "గతేడాదితో పోలిస్తే వర్షపాతం తక్కువే అయినా, సమర్థ నిర్వహణతో నీటి సమస్య రానివ్వలేదు. ఇది మంచి పరిణామం" అని అన్నారు.రాష్ట్రంలోని జలాశయాల్లో ప్రస్తుతం 1,031 టీఎంసీల నీరు నిల్వ ఉందని, ఇది మొత్తం సామర్థ్యంలో 79 శాతమని అధికారులు సీఎంకు వివరించారు. రాష్ట్రంలోని 38,457 చెరువులను వీలైనంత త్వరగా నింపాలని, తద్వారా ఆయకట్టు స్థిరీకరణ సాధ్యమవుతుందని చంద్రబాబు సూచించారు.ముఖ్యంగా, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును రాబోయే రెండేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించారు. "ఈ ప్రాజెక్టు కోసం ఈ ఏడాది రూ.1,000 కోట్లు, వచ్చే ఏడాది మరో రూ.1,000 కోట్లు కేటాయిస్తాం. వంశధార, నాగావళి, చంపావతి నదులను అనుసంధానించి ఉత్తరాంధ్రలో శాశ్వత నీటి నెట్‌వర్క్ ఏర్పాటు చేయాలి," అని స్పష్టం చేశారు. అదేవిధంగా, శ్రీశైలం డ్యామ్ భద్రత పనులను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, వెలిగొండ, వంశధార, తోటపల్లి భూగర్భ జలాల సమాచారాన్ని రియల్ టైంలో తెలుసుకునేందుకు మూడు నెలల్లో కొత్త సెన్సర్లను ఏర్పాటు చేయాలని నిర్దేశించారు.

## విద్యార్థుల ఆరోపణలపై ప్రభుత్వం స్పందించాలి

దీనిపై తగిన విచారణ జరగాల్సిన అవసరం ఉందని భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.గ్రూప్-1 పోస్టులను కాంగ్రెస్ మంత్రులు, ముఖ్యమంత్రి కార్యాలయం అమ్ముకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని, ఈ మేరకు పలువురు విద్యార్థులు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి కష్టపడి, తమ విలువైన సమయాన్ని వెచ్చించి పోటీ పరీక్షలు రాసిన తెలంగాణ యువత నమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేసిందని మండిపడ్డారు. గ్రూప్-1 పరీక్షను మళ్లీ తాజాగా, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా నిర్వహించాలని డిమాండ్ చేశారు. పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ఓ న్యాయ కమిటీని వేసి, ఉద్యోగాలు అమ్ముకున్న దొంగలెవరో తేల్చాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.ఇందిరమ్మ రాజ్యమంటే ఇళ్లు కూలగొట్టడమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి జరిగే ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు ఓటువేస్తే మీ ఇళ్లను కూలగొట్టడానికి లైసెన్స్ ఇచ్చినట్టేనని స్థానిక ప్రజలను హెచ్చరించారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. బుధవారం తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ రహమత్‌నగర్ డివిజన్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

దబ్బున్న పెద్దల జోలికెళ్లరు..

'కాంగ్రెస్ పార్టీలో చేరలేదనే అక్కసుతో బీఆర్ఎస్ కార్యకర్త సర్దార్ ఇంటిని కూల్చేశారు. దీంతో ఆయన మానసికంగా కుంగిపోయి ఆత్మహత్య చేసుకున్నాడు. హైడ్రా ఇల్లు కూలగొడుతుందన్న భయంతో కూకట్‌పల్లిలోని బుచ్చమ్మ అనే మహిళ ప్రాణాలు తీసుకుంది. డబ్బున్న పెద్దల జోలికి ఈ ప్రభుత్వం పోదు. దుర్గం చెరువులో అక్రమంగా ఇల్లు కట్టుకున్న రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి ఇంటిని కూల్చే దమ్ము అధికారులకు ఉందా?

ఎలాగైనా గెలిచేందుకు అడ్డదారులు

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎలాగైనా గెలవాలని కాంగ్రెస్ అడ్డదారులు తొక్కుతోంది. తమకు ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు ఆపివేస్తామంటూ ప్రజలను బెదిరిస్తోంది. హైడ్రా పేరుతో బిల్డర్ల దగ్గర దోచుకున్న అవినీతి సొమ్మును ఉప ఎన్నికల్లో పంచి గెలవడానికి సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర పన్నుతున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఓటు అడిగే హక్కు ఆ పార్టీకి లేదు..'అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే మోదీకి వేసినట్లే..

'ప్రధాని మోదీని పెద్దన్నలా భావించి ఆయన మార్గదర్శకత్వంలో నడుస్తున్న బీజేపీ సీఎం రేవంత్‌రెడ్డి అన్న సత్యాన్ని మైనార్టీలు ఇప్పటికైనా గుర్తించాలి. రాహుల్‌గాంధీని తీవ్రంగా వ్యతిరేకించే బీజేపీ పార్టీని రేవంత్‌రెడ్డి తన పార్టీగా భావిస్తున్నారని, కాంగ్రెస్ భావజాలానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ప్రజలు గమనించాలి. తెలంగాణాలో కాంగ్రెస్‌కు ఓటువేస్తే పీఎం నరేంద్ర మోదీ, బీజేపీకి ఓటు వేసినట్లే. రాష్ట్ర చరిత్రలో తొలిసారి మైనార్టీ మంత్రి ప్రభుత్వంలో లేరంటే.. మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే గౌరవం ఏమిటో గుర్తించాలి. బీఆర్ఎస్ మైనార్టీలకు సముచిత స్థానం ఇచ్చింది. బీఆర్ఎస్‌తోనే మైనార్టీల సంక్షేమం సాధ్యం. ప్రజలు అన్నీ గమనించి, ప్రజల మనిషిగా చిరస్థాయిగా నిలిచిన దివంగత మాగంటి గోపీనాథ్‌కు నివాళిగా..సంక్షేమాన్ని చేతల్లో చూపించిన బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి. మాగంటి గోపీనాథ్ జూబ్లీహిల్స్‌లో ఏ ఒక్కరికి కష్టం వచ్చినా అండగా నిలబడే వాడు. ఆయన కుటుంబానికి ప్రజలు అండగా నిలవాలి. కారు గుర్తుకు ఓటువేసి హస్తానికి తగు బుద్ధి చెబుతూ రేవంత్‌రెడ్డి అహంకారాన్ని బొందపెట్టాలి..'అని కేటీఆర్ పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో హైదరాబాద్‌లో అన్ని సీట్లను బీఆర్ఎస్‌కు అందించారని, అదే స్ఫూర్తితో జూబ్లీహిల్స్‌లో గెలిపించి, హైదరాబాద్ గులాబీ అడ్డా అన్న సందేశాన్ని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 14వ తేదీ నుంచి కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్ళి, మాగంటి చేసిన పనులను, ఆయన సేవలను ఓటర్లకు గుర్తు చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీమంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యేలు వినయ్‌భాస్కర్, పి.విష్ణువర్ధన్‌రెడ్డి, కోరుకంటి చందర్, మాగంటి సతీమణి సునీత, రహమత్‌నగర్ ఇన్‌చార్జి టి.రవీందర్‌రావు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అక్టోబర్ 31 వరకు అవకాశం

ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ కీలక విషయాలను వెల్లడించారు.కొత్తగా జారీ చేస్తున్న స్మార్ట్ కార్డులలో కొన్నిచోట్ల తప్పులు దొర్లిన విషయం తమ దృష్టికి వచ్చిందని మంత్రి అంగీకరించారు. ఆధార్ కార్డులలో వివరాలు అప్‌డేట్ చేసుకోకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తిందని వివరించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, గ్రామ లేదా వార్డు సచివాలయాలకు వెళ్లి తమ కార్డుల్లోని వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. త్వరలోనే 'మన మిత్ర' యాప్ ద్వారా కూడా సవరణలకు దరఖాస్తు చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తామని చెప్పారు. అక్టోబర్ 31 తర్వాత కొత్త కార్డులు కావాల్సిన వారు రూ. 35 నామమాత్రపు రుసుము చెల్లించాల్సి ఉంటుందని, ఆ కార్డులను నవంబర్ 1 నుంచి రిజిస్టర్ పోస్టు ద్వారా నేరుగా ఇంటికే పంపిస్తామని తెలిపారు.రాష్ట్రంలో 1 కోటి 45 లక్షల స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రక్రియ వేగంగా జరుగుతోందని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికీ తిరిగి కార్డులను అందిస్తున్నారని, వృద్ధులకు, దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా వారి ఇళ్ల వద్దకే వెళ్లి ఇస్తున్నారని వివరించారు. దేశంలోనే అత్యధికంగా 96.5 శాతం ఈకేవైసీ పూర్తి చేసిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు.రేషన్ పంపిణీలో పారదర్శకత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. రేషన్ షాపుల్లో ఏవైనా సమస్యలు ఎదురైతే, అక్కడ ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను స్మార్ట్‌ఫోన్‌తో స్కాన్ చేసి నేరుగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. వరుసగా మూడు నెలల పాటు రేషన్ తీసుకోని వారి కార్డులు తాత్కాలికంగా రద్దవుతాయని, అయితే వారు సచివాలయానికి వెళ్లి సరైన కారణం తెలియజేస్తే కార్డును తిరిగి యాక్టివేట్ చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు సామాన్యులకు అండగా నిలుస్తూ, నిజాయతీతో పనిచేస్తామని ఆయన ఉద్ఘాటించారు.కాంట్రాక్ట్ పద్ధతిలో యూనివర్సిటీలను నడుపుతూ భావితరాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.వెయ్యికోట్లు ఇస్తానని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారు. దావోస్‌కు వెళ్లి ఎన్ని కోట్ల పెట్టుబడులు తెచ్చారు? దారి ఖర్చులు కూడా వచ్చినట్లు లేదు. రాష్ట్రంలో పరిపాలనకు పక్షవాతం వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు తప్ప.. అమలు చేయరు. యువత గురించి ప్రభుత్వం ఆలోచించాలి" అని రామచందర్‌రావు కోరారు.గ్రూప్-1 పరీక్ష పత్రాల రీవాల్యుయేషన్ చేయాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని బీజేపీ అధ్యక్షులు రాంచందర్?రావు పేర్కొన్నారు.పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ నిర్వహించిన మెయిన్స్ పరీక్షల్లో పరీక్షా ప్రక్రియలో గందరగోళాలు, నిర్వహణలో లెక్క లేనన్ని అవకతవకలు జరిగాయని తేల్చింద న్నారు.

## భావ ప్రకటన స్వేచ్ఛ ప్రాథమిక హక్కు

అడిగిన పలు ప్రశ్నలకు ఆయన స్పందించారు. సోషల్ మీడియా అంశం రాష్ట్ర పరిధిలో లేదని గుర్తు చేశారు. అది పూర్తిగా కేంద్రం పరిధిలో ఉన్నందున దాన్ని నియంత్రించేలా రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయడం సాధ్యం కాదని తేల్చి చెప్పారు. గతంలో ఆ చట్టం (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్-2000)లోని సెక్షన్ -66-ఏ కు కేంద్రం ఒక సవరణ చేస్తే.. దాన్ని సుప్రీంకోర్టులో శ్రేయ సింఘాల్ సవాల్ చేశారని గుర్తు చేశారు. ఆ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇస్తూ.. ఆ సవరణ వల్ల రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)ఏ లోని భావ ప్రకటనా స్వేచ్ఛకు విఘాతం కలుగుతుందని, భావప్రకటన స్వేచ్ఛ అందరి హక్కు అని స్పష్టం చేసిందని వివరించారు. అసెంబ్లీలో తగినంత సమయం ఇస్తేనే ప్రజా సమస్యలు ప్రస్తావించగలుగుతామని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 'అసెంబ్లీలో ఉన్నది ఒకటే ప్రతిపక్షం. అది మాదే. అయినా మాకు ప్రతిపక్ష గుర్తింపు ఇవ్వడం లేదు. ఆయనకు అది ఇష్టం లేదు. అందుకు కారణం ప్రజల సమస్యలు కనిపించకూడదు.. ప్రజల గొంతు వినిపించకూడదు అనేదే ఆయన ఉద్దేశం' అంటూ సీఎం చంద్రబాబుపై ధ్వజమెత్తారు. 'మమ్మల్ని ప్రతిపక్షంగా ఎందుకు గుర్తించడం లేదన్న దానిపై హైకోర్టులో విచారణ పెండింగ్‌లో ఉంది. దానికి ఇప్పటికీ స్పీకర్ సమాధానం చెప్పడం లేదు' అంటూ గుర్తు చేశారు.

కేంద్ర బలగాల పర్యవేక్షణలో స్థానిక ఎన్నికలు జరగాలి

స్థానిక ఎన్నికల్లో అక్రమాలకు ఈవీఎంలు పరిష్కారం కాదని.. మొన్న పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ఏం జరిగిందో చూశామని వైఎస్ జగన్ అన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడి పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పోలీసుల ద్వారా రిగ్గింగ్ చేయించిందని ఎత్తి చూపారు. కేంద్ర బలగాల పర్యవేక్షణలో స్థానిక సంస్థలు నిర్వహిస్తేనే పారదర్శకంగా జరుగుతాయని పునరుద్ఘాటించారు. 'యూరియా కొరత వల్ల రైతులు ఎలా ఇబ్బంది పడుతున్నారో చూస్తున్నాం. అసలు ప్రభుత్వానికి ప్రణాళిక ఉందా? ఖరీఫ్‌లో పంట చేలకు ఎన్నిసార్లు, ఎంత యూరియా వేస్తారో తెలియదు.. కనీసం దాన్నయిన అచ్చెన్నాయుడును తెలుసుకోమనండి' అంటూ మరో ప్రశ్నకు బదులిచ్చారు. 'తురకపాలెంలో వాస్తవ పరిస్థితిపై ప్రభుత్వం ఏ విషయమూ స్పష్టంగా చెప్పడం లేదు. నేను ఎక్కడికైనా వెళ్తానంటే అర్థం లేని విమర్శలు చేస్తూ నిందలు వేస్తున్నారు. అందుకే అక్కడ ఏం జరిగిందనేది స్పష్టంగా తేలితే నేను వెళ్తాను' అంటూ మరో ప్రశ్నకు వైఎస్ జగన్ సమాధానమిచ్చారు. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తీవ్రంగా స్పందించారు. అదంతా తనను రాజకీయంగా లక్ష్యంగా చేసుకుని, డబ్బులిచ్చి నడిపిస్తున్న ప్రచారం అని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. సొసైటీ ఆఫ్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ వార్షిక సదస్సులో పాల్గొన్న ఆయన, ఇథనాల్ మిశ్రమంపై వస్తున్న ఆందోళనలపై అడిగిన ప్రశ్నలకు ఈ విధంగా బదులిచ్చారు."మీ ఆటోమొబైల్ పరిశ్రమ ఎలా పనిచేస్తుందో, రాజకీయాలు కూడా అలాగే ఉంటాయి. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి డబ్బులు ముట్టాయి. అది రాజకీయంగా నన్ను దెబ్బతీయడానికే. అందులో ఎలాంటి నిజం లేదు. ప్రతి విషయం స్పష్టంగా ఉంది" అని గడ్కరీ అన్నారు. ఇథనాల్ మిశ్రమం అనేది విదేశీ ఇంధన దిగుమతులకు ప్రత్యామ్నాయమని, ఖర్చు తక్కువని, కాలుష్య రహితమని, పూర్తిగా స్వదేశీ అని ఆయన పునరుద్ఘాటించారు.భారత్ ఏటా శిలాజ ఇంధనాల దిగుమతి కోసం భారీ మొత్తంలో ఖర్చు చేస్తోందని గడ్కరీ గుర్తుచేశారు. ఆ దిగుమతులను తగ్గించి, ఆ డబ్బును దేశ ఆర్థిక వ్యవస్థలో భాగం చేయడం మంచిది కాదా అని ఆయన ప్రశ్నించారు. "మనం మొక్కజొన్న నుంచి ఇథనాల్‌ను ఉత్పత్తి చేస్తున్నాం. ఈ విధానం వల్ల రైతులకు రూ. 45,000 కోట్లు లాభం చేకూరింది" అని ఆయన వివరించారు.ఆయుష్షు పదేళ్లు తగ్గిపోతుందని ఓ నివేదిక చెబుతోంది.

## అనంతపురం సభతో వైకాపా దుకాణం మూతపడినట్లే

మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.అనంతపురం సభతో వైకాపా దుకాణం మూతపడినట్లే అని చెప్పారు. ప్రజల స్పందన చూసి జగన్‌కు అసహనం పెరిగిపోయిందని విమర్శించారు."ప్రజలు బుద్ధి చెప్పినా తన సైకోయిజం మారలేదని జగన్ నిరూపించారు. ఆయన మళ్లీ అధికారంలోకి రావడం కల్లే. యూరియా కొరతపై రైతు పోరు అంటూ వైకాపా హడావిడి చేసింది. ఆ పార్టీ ఐదేళ్ల పాలనలో ఒక్క పనీ చేయలేదు.. ఎవరైనా చేసినా ఓర్వలేదు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోపిడీ చేయాలన్నదే జగన్ లక్ష్యం. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించాలన్నదే చంద్రబాబు ధ్యేయం. ఇద్దరి నాయకుల మధ్య తేడా ప్రజలకు బాగా తెలుసు" అని గొట్టిపాటి రవికుమార్ అన్నారు.సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభకు ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలికారని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఈ సభతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దిమ్మ తిరిగిందని విమర్శించారు. జగన్‌కు ప్రజలు గట్టి సమాధానం ఇచ్చారని చెప్పుకొచ్చారు. సూపర్ సిక్స్ సభ దెబ్బతో వైసీపీ దుకాణం పూర్తిగా మూతపడినట్లేనని విమర్శించారు గొట్టిపాటి రవికుమార్. అమరావతిలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. యూరియా కొరతపై రైతు పోరు అంటూ జగన్ అండ్ కో హడావుడి చేస్తే ఒక్క రైతు కూడా వైసీపీకి మద్దతు తెలపలేదని విమర్శలు చేశారు. వైసీపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పినా కాంట్రాక్టర్లను బెదిరించే రీతిలో జగన్, ఆయన అనుచరులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జగన్ తన సైకోయిజాన్నిఇంకా మార్చుకోలేదని ధ్వజమెత్తారు. జగన్ మళ్లీ అధికారంలోకి రావడం ఇక కలేనని ఆక్షేపించారు. జగన్ డ్రామాలను ప్రజలు ఇక నమ్మరని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు.సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభకు ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలికారని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఈ సభతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దిమ్మ తిరిగిందని విమర్శించారు. జగన్‌కు ప్రజలు గట్టి సమాధానం ఇచ్చారని చెప్పుకొచ్చారు. సూపర్ సిక్స్ సభ దెబ్బతో వైసీపీ దుకాణం పూర్తిగా మూతపడినట్లేనని విమర్శించారు గొట్టిపాటి రవికుమార్.అమరావతిలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. యూరియా కొరతపై రైతు పోరు అంటూ జగన్ అండ్ కో హడావుడి చేస్తే ఒక్క రైతు కూడా వైసీపీకి మద్దతు తెలపలేదని విమర్శలు చేశారు. వైసీపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పినా కాంట్రాక్టర్లను బెదిరించే రీతిలో జగన్, ఆయన అనుచరులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జగన్ తన సైకోయిజాన్నిఇంకా మార్చుకోలేదని ధ్వజమెత్తారు. జగన్ మళ్లీ అధికారంలోకి రావడం ఇక కలేనని ఆక్షేపించారు. జగన్ డ్రామాలను ప్రజలు ఇక నమ్మరని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు.దీనిని తమ పార్టీ మరిన్ని మార్గాల్లో ప్రజల ముందుకు తీసుకువెళ్తుందన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని తన లోక్‌సభ నియోజకవర్గం రాయ్‌బరేలీలో ఆయన బుధవారం నుంచి రెండు రోజుల పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.."ఓట్ చోర్..గద్దీ ఛోడ్ (ఓటు దొంగలు.. గద్దె దిగాలి) అన్న మా నినాదం దేశవ్యాప్తంగా నిరూపితమవుతోంది.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కు ఘన సన్మానం చేసిన తలపా దామోదరం రెడ్డి

తొట్టంబేడు, గాయత్రి వార్తలు:
(రిపోర్టర్ – మద్దిమడుగు మునిరత్నం)



తొట్టంబేడు మండలం దిగువ సాంబయ్యపాలెం నందుగల ఫౌండేషన్ స్కూల్లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేయుచున్న కయ్యూరు బాలసుబ్రమణ్యం కి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఇచ్చిన నేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ బాల సుబ్రహ్మణ్యం గారు ఉపాధ్యాయులు గానే కాక కవిగా,రచయితగా,మిమిక్రీ కళాకారులుగా, విద్యార్థులకు చేరువై సరళీకృతమైనటువంటి పద్ధతిలో విద్యను అందించడంలో వారు ఎనలేని కృషి చేస్తున్నారని వారిని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, బాలాజీ, అరుణ్, మహేష్,చిరంజీవి, అల్లావుద్దీన్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు

# పాత్రికేయుని కుమారుని పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం .

కావలి : గాయత్రి వార్తలు



కావలి పట్టణ సూర్య దినపత్రిక ఆర్సి ఇంచార్జ్ గ్రె. వెంకటేశ్వర్లు కుమారుని పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం కావలి పలు కోడలి ప్రాంతాల్లో పేదలకు బిర్యానీ ప్యాకెట్లు అందజేయడం జరిగింది ప్రతి సంవత్సరం ఇదే విధంగా పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పాత్రికేయులు మాట్లాడుతూ, పుట్టినరోజు సందర్భంగా దేవుడు ఆ బిడ్డకి ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని రానున్న రోజుల్లో పేదలకు అనేక సేవా కార్యక్రమాలు అందించేందుకు భగవంతుడు శక్తిని ఇవ్వాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు స్నేహితులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో సూపర్ సిక్స్ - సూపర్ హిట్ ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
( రిపోర్టర్–రంజిత్ చిత్తూరీ)



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికలు హామీల్లో భాగంగా ఏడాదిన్నర కాలంలో అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సఫలీకృతులయ్యారని తద్వారా ప్రజలకు మరింత చేరువైందుకు సూపర్ సిక్స్ పథకాలు దోహదపడ్డాయని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సలహా మండలి సభ్యుడు ఎం సుబ్బయ్య అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు అనంతపురంలో సంయుక్తంగా నిర్వహించిన సూపర్ సిక్స్ – సూపర్ హిట్ అనే కార్యక్రమం విజయవంతం కావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఇదే పంతాలో కూడా సూపర్ సిక్స్ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేసి మరోసారి ఎన్డీఏ కూటమి అధికారంలో తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూసి కృషి చేస్తున్నారని చెప్పారు. అయితే కొంతమంది వైసీపీ నేతలు ప్రజల్లో రైతుల్లో ఆందోళరేకితించే రీతిలో అసత్య ప్రచారాలు చేస్తూ ఉన్నారని తెలిపారు. రైతులకు ప్రభుత్వం ఎరువుల సరఫరా చేయడం లేదంటూ తాజాగా వైస్ సిపి నాయకులు పోరుబాట పేరుతో రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లడం తగదన్నారు. రైతాంగానికి అవసరమైన యూరియా, ఎరువులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన పాలనకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని వైసిపి నేతల బురిడీ మాటల నమ్మే స్థితిలో ప్రజలు, రైతులు లేరన్నారు. ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని వైసీపీ నేతలకు ఆయన హితవు పలికారు.

# రాష్ట్ర మంత్రి ని కలిసిన జన సైనికులు

తిరుపతి, గాయత్రి వార్తలు :
( రిపోర్టర్– రంజిత్ చిత్తూరీ)



తిరుపతి తాజ్ హోటల్ లో రీజనల్ టూరిజం ఇన్వెస్టర్ ల సమావేశం నకు విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర మంత్రి కందుల దుర్గేశ్ ను మార్యద పూర్వకంగా కలిసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టేసాయి మరియు జనసేన నాయకులు విజయ్ కుమార్, మాధవ మహేష్, కోపరేటివ్ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కవిత మరియు జన సైనికులు లీలధర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ముఖి కి ముక్కంటి ప్రసాదాలు

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:



యాంకర్ శ్రీముఖి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని గురువారం దర్శించుకున్నారు. అనంతరం అరుణాచలంలో 14 కిలోమీటర్లు గిరి ప్రదక్షిణ చేసి అగ్ని లింగం స్వామి వారి ని శుక్రవారం దర్శించుకున్నారు. తిరుగు ప్రయాణంలో తిరుపతి విమానాశ్రయంలో శ్రీముఖి ని అభిమానులు ఆమెను కలిసి కలంకారి శాలువాతో సత్కరించి శ్రీకాళహస్తీశ్వరాలయ స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు.

# స్వామివారి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
(రిపోర్టర్–రంజిత్ చిత్తూరి)



తిరుచానూరు యోగిమల్లవరంలోని శ్రీ సాలగ్రామ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి స్వామి వారి దర్శనం అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ సాలగ్రామ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఆంధ్రప్రదేశ్ ప్రజల పైన ఉండాలని కోరుకుంటున్నట్లు ఆశించారు

# దళితవీర్ అవార్డ్ అందుకున్న నత్తం హరిబాబు



శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు :
(రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)

శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు మరియు దళిత బహుజన ఫ్రంట్ రాయలసీమ కో-ఆర్డినేటర్ నత్తం హరిబాబు శుక్రవారం గుంటూరు లో దళితవీర్ అవార్డ్ అందుకున్నారు .బాబాసాహెబ్ డా .బి.ఆర్.అంబేడ్కర్ భావజాలంతో దళిత జాతి జనులకు అండగా మరియు అందుబాటులో వుంటూ.... మానవ హక్కుల పరిరక్షణకు అంకితభావంతో విశేష కృషి చేస్తునందుకు చుందూరు దళిత పల్లెవీరుడు కొమ్మెర్ల అనిల్ కుమార్ స్ఫూర్తితో "దళితవీర్ అవార్డ్- 2025 ను సెప్టెంబరు 10వ తేదీన గుంటూరులోని బ్రాడిపేట సిపిఎం కార్యాలయం లో నిర్వహించిన "దళిత పల్లెవీరుల మహోత్సవం" లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య , దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్ మరియు మాజీ మంత్రి డొక్కామాణిక్య వరప్రసాద్ చేతుల మీదుగా అందుకున్నారు . ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి మేళం భాగ్యారావు , గుంటూరు జిల్లా అధ్యక్షుడు భూపతి సునీల్ కుమార్ , డిపిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ , కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి మరియు వివిధ సంఘాలకు చెందిన పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు .

# ఝరాసంగం మండలంలో వివిధ గ్రామాలను సందర్శించిన ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఏరియా మేనేజర్

ఝరా సంఘం మండలం లోని వివిధ గ్రామాలలో పర్యటిస్తూ ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ శివకుమార్ మాట్లాడుతూ ఆధునిక యుగంలో ఇన్సూరెన్స్ ఎంతో అవసరం నడుస్తున్న కాలంలో జరుగుతున్నటువంటి పరిణామాలను దృష్టిలో ఉంచుకొని పెరిగిపోతున్న ఖర్చుల యొక్క అవసరాల నిమిత్తం పెరిగిపోతున్న సమాజంలో ఇన్సూరెన్స్ ఎంతో అవసరం మన జీవితానికి మన కుటుంబానికి ప్రత్యక్షంగా లేకపోయినా భౌతికంగా ఎంతో ఉపయోగపడుతుంది పిల్లల యొక్క ఎడ్యుకేషన్ మరియు మ్యారేజ్ మరియు అలాగే కుటుంబాల యొక్క స్థిరత్వానికి వృద్ధాప్యంలో జీవించడానికి కావాల్సిన పింఛన్ యొక్క పాలసీల గురించి వివరించడం జరిగింది కావున ప్రతి ఒక్కరు ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ చేసుకోవాలి కుటుంబానికి ఒక శ్రీరామరక్షగా ఇన్సూరెన్స్ నిలుస్తుందని చెప్పడం జరిగింది అలాగే ప్రతి ఒక్కరూ నేటి సమాజంలో తప్పకుండా ఇన్సూరెన్స్ చేసుకోవాలని ప్రజలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది

# 15న కరాటే ఉమ్మడి జిల్లా పోటీలు



మెదక్ లోని అవుట్ డోర్ స్టేడియంలో ఈనెల 15న ఉమ్మడి జిల్లా అండర్- 14 కరాటే పోటీలు నిర్వహిస్తున్నట్లు స్కూల్ గేమ్ ఫెడరేషన్ జిల్లా కార్య దర్శి శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. 1-1-2012 తరువాత జన్మించిన వారు ఉండాలని చెప్పారు. ఆధార్ కార్డు, గత సంవత్సరం చదివిన ప్రోగ్రెస్ కార్డు, బోనఫైడ్, జనన ధ్రువీకరణ పత్రంతో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని పేర్కొన్నారు.

# నిజాయితీకి గౌరవం

– ఆటో డ్రైవర్ కనకం రాజేందర్‌ను సత్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



కరీంనగర్‌లో ఇటీవల ఓ ప్రయాణికుడు ఆటోలో నగదు,బంగారు ఆభరణాలను మర్చిపోయారు. ఈ విషయాన్ని గమనించిన పోలంపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కనకం రాజేందర్ నిజాయితీతో వ్యవహరించి, యజమాని ఇంటి అడ్రెస్ కనుగొని ఆ వస్తువులను సురక్షితంగా తిరిగి అందించారు.ఆయన నిజాయితీని అభినందించిన మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి ప్రశంసలు కురిపించారు.

# ఎన్ హెచ్ ఆర్ సి కరీంనగర్ జిల్లా మీడియా కన్వీనర్‌గా రాచర్ల వేణు

– రాష్ట్ర అధ్యక్షులు డా. మొగుళ్ల భద్రయ్య చే సన్మానం




జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) కరీంనగర్ జిల్లా మీడియా కన్వీనర్‌గా రాచర్ల వేణు సేవలను గుర్తించి, రాష్ట్ర అధ్యక్షులు డా. మొగుళ్ల భద్రయ్య శాలువాతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా డా. భద్రయ్య మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి వర్గానికి న్యాయం చేరేలా కమిటీ సేవలు కొనసాగించాలని సూచించారు. మీడియా ద్వారా మానవ హక్కుల అవగాహన పెంపునకు కృషి చేయడం ఎంతో అవసరమని ఆయన ప్రస్తావించారు.కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణవ్‌తో పాటు పలువురు ఎన్ హెచ్ ఆర్ సి కీలక సభ్యులు పాల్గొన్నారు.

# సరస్వతినగర్‌లో డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన



53వ డివిజన్ సరస్వతి నగర్ కాలనీలో రోడ్ నం.3 వద్ద డ్రైనేజ్ పనులకు శుక్రవారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమం కార్పొరేటర్ సోధా కిరణ్ అన్నగారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ%"% ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి కాలనీలో వర్షాకాలం ఇబ్బందులు తలెత్తకుండా డ్రైనేజ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులకు ఎలాంటి కొరత లేకుండా నిధులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మేకల బాబురావు డీ.ఈ, ఏ.ఈ లు కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# జిల్లా షూటింగ్ బాల్ జట్టుకి 14న ఎంపిక ప్రక్రియ



సంగారెడ్డి జిల్లా షూటింగ్ బాల్ జట్టుకి క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ 14న ఖేడ్ పట్టణంలోని తహశీల్ మైదానంలో జరగనున్నట్టు సంగారెడ్డి జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్య దర్శి రమేశ్ శుక్రవారం తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులు ఏప్రిల్ 2006 తర్వాత జన్మించి ఉండాలని తెలిపారు. సెలక్షన్స్కి వచ్చినప్పుడు తప్పనిసరిగా ఆధార్ కార్డ్ తమ వెంట తీసుకురావాలని తెలిపారు.



## సోషల్ మీడియాకు బ్రేక్..
# అనుష్క నిర్ణయం

చాలా రోజుల విరామం తర్వాత ఇటీవల 'ఘాటి'తో పలకరించారు అనుష్క. కొన్నేళ్లుగా మీడియాకు దూరంగా ఉంటోన్న ఆమె తాజాగా సోషల్ మీడియాకు కూడా దూరంగా ఉండనున్నట్లు ప్రకటించారు. సోషల్ మీడియాకు కొంతకాలం బ్రేక్ ఇస్తున్నట్లు తెలుపుతూ పోస్ట్ పెట్టారు. తానే స్వయంగా లెటర్ రాసి దాన్ని పోస్ట్ చేశారు."సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనుకుంటున్నా. ఎప్పుడూ స్క్రోలింగ్ చేసే లైఫ్‌కు దూరంగా.. నిజమైన ప్రపంచానికి దగ్గరగా ఉండాలని నిర్ణయించుకున్నా. త్వరలోనే మరిన్ని మంచి కథలతో మరింత ప్రేమతో మీ ముందుకువస్తాను" అని తాను రాసిన లెటర్‌ను పోస్ట్ చేశారు. ఈ లెటర్ వైరల్ కావడంతో అనుష్క ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారా అని అభిమానులు చర్చించుకుంటున్నారు.ఇటీవల వచ్చిన 'ఘాటి' ప్రచారంలోనూ స్వీటి పరోక్షంగా పాల్గొన్నారు. రానా, అల్లు అర్జున్‌లతో ఫోన్‌లో మాట్లాడి సినిమా విశేషాలతో పాటు కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తాను కొన్ని రోజులుగా ఎక్కడికీ వెళ్లడం లేదని చెప్పారు. ఇంట్లో జరిగే పెళ్లిళ్లకు కూడా హాజరుకావడం లేదన్నారు. త్వరలోనే అందరి ముందుకువస్తానని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి వరుస సినిమాలు చేస్తానని అభిమానులకు హామీ ఇచ్చారు. ఇక క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క ప్రధాన పాత్రలో యాక్షన్ క్రైమ్ డ్రామాగా 'ఘాటి' రూపొందింది. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చిన ఆ చిత్రం మిశ్రమ ఫలితాన్ని అందుకుంది.

# నిర్మాతలకు తడిసి మోపెడు అవుతున్న వ్యానిటీ ఖర్చు

## బాలీవుడ్ డైరెక్టర్ సంజయ్ గుప్తా ఆసక్తికర




ఈ ఆధునిక కాలంలో సినిమా నిర్మించడం మాత్రం నిర్మాతలకు ఖర్చుతో కూడుకున్న పని. నిర్మాణ వ్యవం భారీగా పెరిగింది. మారుతున్న టెక్నాలజీకి, ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా సినిమాలు తెరకెక్కించే నిర్మాతలకు నటీనటులు, ఇతర విషయాల్లో మాత్రం మెయింటైనెన్స్ పెరుగుతూనే ఉంటుంది. నటీనటుల కోసం సాధారణంగా వ్యానిటీ వ్యాన్ల ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. అయితే వ్యానిటీ- వ్యాన్ల విషయంలో ప్రత్యేకించి కొందరు స్టార్లు డిమాండ్ చేసే తీరు నిర్మాతలకు తలనొప్పిగా మారుతుందన్నాడు బాలీవుడ్ డైరెక్టర్ సంజయ్ గుప్తా. ఓ పోడ్‌కాస్ట్‌లో సంజయ్ గుప్తా చేసిన కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో వైరల్ అవుతున్నాయి. కొందరు స్టార్ యాక్టర్లు సెట్స్‌లోకి ఆరు వ్యానిటీ-వ్యాన్లలో వస్తారు.వ్యానిటీ- వ్యాన్ల గురించి చెబుతూ.. ఓ స్టార్ అయితే తన వ్యక్తిగత అవసరాల కోసం మొదటి వ్యాన్‌ను వినియోగిస్తారు (అందులో దిగంబరంగా కూర్చుంటాడు). మరో వ్యాన్ మేకప్, హెయిర్ స్టైయిల్ కోసం వాడుతుంటారు. మూడో వ్యాన్‌ను మీటింగ్స్ కోసం.. నాలుగో వ్యాన్‌ను జిమ్ కోసం పెట్టుకుంటారు. ఇక కొందరు స్టార్లు చెఫ్‌లు పెట్టుకుంటారు. అన్ని వ్యాన్ల కోసం పనిచేసే సిబ్బందికి షెల్టర్‌గా ఆరో వ్యానిటీ- వ్యాన్‌ను పెట్టు-కుంటారన్నాడు సంజయ్ గుప్తా. ఇక ఓ స్టార్ కపుల్ అయితే ఏకంగా సెట్స్‌కు 11 వ్యానిటీ-వ్యాన్లలో వస్తారు. వాళ్లిద్దరూ ఇంట్లో కలిసి భోజనం చేయరు. వాళ్లిద్దరూ భార్యభర్తలు అయినప్పటికీ వారికి విడివిడిగా కిచెన్ వ్యాన్స్ ఉండటం ఆశ్చర్యమేస్తుందన్నాడు సంజయ్ గుప్తా. ఇక ప్రొఫెషనలిజం మెయిం-టైన్ చేయడంలో అమితాబ్ బచ్చన్‌పై ప్రశంసలు కురిపించాడు సంజయ్ గుప్తా. యాక్టర్లు ఆరు వ్యానిటీ-వ్యాన్లను డిమాండ్ చేయడంపై రాకేశ్ రోషన్, ఫరా ఖాన్ గతంలో ఫిర్యాదులు కూడా చేశారని గుర్తు చేశాడు. స్టార్ స్టేటస్‌లో మునిగిపోయే కొందరి నటీనటుల తీరు నిర్మాతలను ఎంతలా ఇబ్బందులకు గురి చేస్తుందో తెలిపేలా సంజయ్ గుప్తా చేసిన కామెంట్స్ ఇపుడు నెట్టింట రౌండప్ చేస్తున్నాయి..

# రాజాసాబ్ షూటింగ్ పార్ట్ పూర్తి

## నటి మాళవికా మోహనన్ వెల్లడి





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. వరుసగా భారీ సినిమాలతో బిజీగా మారిపోయిన ఆయన, ఇప్పుడు ఓ వినూత్న కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. మారుతీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాజా సాబ్' సినిమా సంక్రాంతికి థియేటర్లలో సందడి చేయడానికి రెడీ అవుతోంది. ఇప్పటి వరకు యాక్షన్, రొమాన్స్, ఫాంటసీ సినిమాల్లో అలరించిన ప్రభాస్, తన కెరీర్‌లో మొదటి సారి హారర్ అండ్ కామెడీ నేపథ్యంలో రూపొందిన సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో మలయాళ బ్యూటీ-మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రభాస్‌తో కలిసి పనిచేయడం తనకు ప్రత్యేక అనుభవంగా మారిందని ఆమె తాజాగా వెల్లడించింది.ప్రభాస్ చాలా శాంతంగా ఉంటారు. ఆయన వయసు నాకంటే ఎక్కువే అయినా, ఆయనను చూస్తే అలానే అనిపించదు. సహజంగా ఉంటారు. 'రాజా సాబ్'లో మా జంట చాలా బాగా వర్కౌట్ అయిందని ఆమె అన్నారు. ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.అయితే పనిలో పనిగా మూవీకి సంబంధించిన అప్‌డేట్ కూడా వచ్చింది. సినిమా కూడా పూర్తయ్యింది. కొన్ని పాటలను చిత్రీకరించాల్సి ఉందని పేర్కొంది ఈ బ్యూటీ-. ప్రస్తుతం మాళవిక చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రభాస్ సరసన మాళవికతో పాటు- నిధి అగర్వాల్ మరియు రిద్ధీ కుమార్ కూడా కథానాయికలుగా నటిస్తున్నారు. ముగ్గురు హీరోయిన్లతో వస్తున్న ఈ ఫామిలీ ఎంట్టంల్గ÷నర్‌లో ప్రతి పాత్రకూ ప్రత్యేకత ఉందని యూనిట్ చెబుతోంది. ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తున్నాడు. అక్టోబర్ 23 ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా 'రాజా సాబ్' నుంచి ఫస్ట్ సాంగ్ రాబోతున్నట్లు- బలమైన సమాచారం. అయితే ఈ విషయంపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# దెయ్యం బ్యాక్ డ్రాప్‌లో మరో మూవీ

## బెల్లంకొండ, అనుపమల కిష్కింధపురి

రాఘవ్ (బెల్లంకొండ సాయిశ్రీనివాస్), మైథిలి (అనుపమ) ప్రేమికులు. ఆ ఇద్దరూ మరొక స్నేహితుడు (సుదర్శన్)తో కలిసి ఘోస్ట్ వాకింగ్ పేరుతో హాంటెడ్ హౌసెస్ టూర్స్‌ని నిర్వహిస్తుంటారు. థ్రిల్ కోరుకునే వాళ్లందరినీ కలిపి ఓ పాడుబడిన బంగ్లాల్లోకి తీసుకెళ్లి అక్కడ దెయ్యాలు ఉన్నాయని నమ్మిస్తూ థ్రిల్ పంచడమే ఆ టూర్ ఉద్దేశం. అలా ఓసారి 11 మందితో కలిసి కిష్కింధపురి అనే ఊరి పరిసరాల్లో ఉన్న సువర్ణమాయ అనే రేడియో స్టేషన్‌కి వెళతారు. 1989లోనే పాడుబడిన స్టేషన్ అది. అందులోకి అడుగు పెట్టాక రేడియో నుంచి ఓ వాయిస్ వినిపిస్తుంది. అది దెయ్యంలా మారిన వేదవతి వాయిస్ అని ఆ తర్వాత తెలుస్తుంది. సువర్ణమాయలోకి అడుగు పెట్టిన 11 మందిలో ఎవ్వరినీ వదిలిపెట్టనని వార్నింగ్ ఇస్తుంది వేదవతి. చెప్పినట్టుగానే వెంటనే ఆ బృందంలో ముగ్గురు చనిపోతారు. ఆ తర్వాత అందులోని ఓ చిన్నారి టార్గెట్ అవుతుంది. అది పసిగట్టిన రాఘవ్ తన ప్రాణాల్ని అడ్డుపెట్టి దెయ్యానికి ఎదురెళతాడు. అసలు ఆ వేదవతి ఎవరు? ఎందుకు దెయ్యంలా మారింది? సువర్ణమాయ స్టేషన్‌తో ఆమెకున్న సంబంధం ఏమిటి? అందులోకి వెళ్లినవాళ్లని ఎందుకు చంపేస్తోంది?అన్నది చిత్ర కథ. హారర్‌తో పాటు-, థ్రిల్లింగ్ అంశాల మేళవింపుతో రాసుకున్న కథ ఇది. ప్రథమార్ధంలో దెయ్యాన్ని చూపిస్తూ భయపెట్టేందుకు.. ద్వితీయార్ధంలో ఆ దెయ్యం వెనకున్న కథని చెబుతూ థ్రిల్‌ని పంచేందుకు ప్రయత్నిస్తుంది సినిమా. భయపెట్టడం వరకూ ఫర్వాలేదనిపిస్తుంది కానీ, ద్వితీయార్ధంలో థ్రిల్లింగ్ అనుభూతి కాస్త తగ్గింది. అయితే, థియేటర్‌లో ఉన్నంతసేపూ ఆ కథలో చోటు- చేసుకునే మలుపులు ఆసక్తిని రేకెత్తిస్తాయి. సినిమాలో చాలా చోట్ల లాజిక్‌ని పక్కనపెట్టి భయపెట్టే ప్రయత్నం కనిపిస్తుంది.సువర్ణమాయ రేడియో స్టేషన్‌లోకి అడుగుపెట్టాకే అసలు కథ మొదలవుతుంది. అక్కడ వేదవతి వాయిస్ వినిపించడంతో కథలో హారర్ కోణం వెలుగులోకి వస్తుంది. రైల్‌లో ఉన్న ఇద్దరు పైలట్లని చంపడం, ఆ తర్వాత నిర్మాణంలో ఉన్న బిల్డింగ్‌పై నుంచి ఒకరిని కిందకి పడేసి చంపే సన్నివేశాలు కథలోని అసలు సిసలు హారర్ నేపథ్యాన్ని పరిచయం చేస్తుంది. కథానాయకుడు ఒక పక్క మిగిలినవాళ్ల ప్రాణాల్ని కాపాడుతూనే, మరోపక్క సువర్ణమాయ కథ తెలుసుకునేందుకు ప్రయత్నించే క్రమంతో సెకండాఫ్ మొదలవుతుంది. ఫ్లాష్‌బ్యాక్‌గా వచ్చే సువర్ణమాయ స్టేషన్, వేదవతి, విశ్రవ పుత్ర కథలు సినిమాకి కీలకం. ఆ కథంతా సినిమా చూస్తున్నంతసేపూ ఆసక్తికరంగానే అనిపించినా, విశ్రవపుత్ర కథ మాత్రం రాక్షసుడు సినిమాలోని ఓ ఎపిసోడ్‌ని గుర్తు చేస్తుంది. బెల్లంకొండ శ్రీనివాస్ కొత్త జోనర్‌ని ప్రయత్నిస్తూనే... తన మార్క్ యాక్షన్ అంశాల్ని మిస్ కాకుండా చూసుకున్నారు. యాక్షన్ అవతారంతో మెప్పిస్తూనే... హారర్ ప్రధానంగా సాగే సన్నివేశాల్లో మంచి నటనని ప్రదర్శించారు. అనుపమ (ఆషూశపశ శసశప౹÷ఔశసశ) అందంగా కనిపిస్తూనే, ద్వితీయార్ధంలో భయపెడుతుంది. ఆమె దెయ్యంగా మారే ఎపిసోడ్ ఆకట్టు-కుంటుంది. విశ్రవపుత్ర పాత్రలో నృత్య దర్శకుడు శాండీ మాస్టర్ చాలా బాగా నటించారు. ఆయన ప్రథమార్ధంలో కనిపించిన విధానమే భయపెడుతుంది. సీనియర్ కథానాయిక ప్రేమ నటన ఆకట్టుకుంటుంది. డీ గ్లామర్‌గా కనిపిస్తూ ఆమె తల్లి పాత్రకి ప్రాణం పోశారు. పతాక సన్నివేశాల్లోనూ ఆమె పాత్ర ఓ మంచి మలుపునిస్తుంది. సాంకేతికంగా




# విజువల్ ఎఫెక్ట్స్ పెద్ద అసెట్

## కొత్తదనంతో వచ్చిన మిరాయ్

హను-మాన్'తో భారీ విజయాన్ని అందుకున్న తేజ సజ్జా 'మిరాయ్'తో సూపర్ యోధాగా యాక్షన్ హంగామా చూపించేందుకు సిద్ధమయ్యాడు. 'ఈగల్' తర్వాత కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన చిత్రమిది. మంచు మనోజ్ ప్రతినాయకుడిగా నటించడం టీజర్, -ట్రైలర్లు అద్భుతమైన విజువల్స్‌తో ఆకట్టు-కోవడం.. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి.సామ్రాట్ అశోక్ కళింగ యుద్ధం గెలిచాక.. జరిగిన విధ్వంసాన్ని తలచుకుని పశ్చాత్తాప్పడతాడు. ఆ వినాశనానికి తనలోని దైవశక్తే ఓ కారణమని భావించి.. ఆ శక్తిని తొమ్మిది గ్రంథాల్లో నిక్షిప్తం చేసి.. వాటి రక్షణ బాధ్యతను తొమ్మిది మంది యోధుల చేతుల్లో పెడతాడు. కొన్ని శతాబ్దాల తర్వాత ఆ గ్రంథాలపై దుష్టశక్తి మహావీర్ లామా (మంచు మనోజ్) కన్నుపడుతుంది. అతను తనకున్న తంత్ర శక్తులతో ప్రపంచంలోని వివిధ ప్రదేశాల్లో ఉన్న ఎనిమిది మహిమాన్విత గ్రంథాల్ని.. దానికి రక్షణగా ఉన్న యోధుల్ని తుద ముట్టించి హస్తగతం చేసుకుంటాడు. అయితే అతను కోరుకున్నట్లుగా అమరత్వాన్ని సాధించి.. ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఎదగాలంటే తొమ్మిదో గ్రంథం అవసరమవుతుంది. కానీ, అమరత్వానికి సంబంధించిన ఆ గ్రంథాన్ని సొంతం చేసుకోవడం అంత తేలిక కాదు. ఎందుకంటే దానికి రక్షణగా ఉండేది అంబిక. మహావీర్ రూపంలో ప్రపంచానికి ఎదురు కానున్న ముప్పును ముందే జ్ఞాన దృష్టితో చూసిన అంబిక.. అతన్ని ఎదుర్కొనేందుకు తనకు పుట్టిన బిడ్డ వేద (తేజ సజ్జా)ను పసికందుగా ఉన్నప్పుడే దూరం చేసుకుంటుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనాథగా వివిధ ప్రాంతాల్లో పెరిగిన వేద తన బాధ్యతను.. తల్లి ఆశయాన్ని ఎలా తెలుసుకుంటాడు? మహావీర్ లామా నుంచి ప్రపంచానికి ఎదురు కానున్న ముప్పును తప్పించేందుకు అతనేం చేశాడు? ఇందుకు అతనికి రాముడు సృష్టించిన మిరాయ్ అస్త్రం ఎందుకు అవసరమైంది? చివరికి యుద్ధంలో ఎవరు గెలిచారు? అన్న అంశాలే కథగా చిత్రం తెరకెక్కింది. తొమ్మిది మహిమాన్విత గ్రంథాల సాయంతో అమరత్వాన్ని పొంది, తాను కోరుకున్నట్లు-గా సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాలనుకునే ఓ దుష్టశక్తికి.. ఆ వినాశాన్ని అడ్డుకునేందుకు దైవ సంకల్పంతో పుట్టిన ఓ సామాన్య మానవుడికి మధ్య జరిగిన సంగ్రామమే క్లుప్తంగా ఈ చిత్ర కథాంశం. కథను త్రేతాయుగంలోని శ్రీరాముడి నేపథ్యంతో ముడిపెట్టిన తీరు.. ఆయన కోదండాన్ని మిరాయ్ అస్త్రంలా సినిమాలో వినియోగించుకున్న విధానం.. ఈ మొత్తాన్ని తల్లి సెంటిమెంట్‌తో ముడివేసిన తీరు.. ఇలా అన్నీ ఇటు పిల్లల్ని అటు పెద్దల్ని థ్రిల్ చేసేలా ఉంటాయి. ఓ కొత్త సినిమాటిక్ అనుభూతిని అందిస్తాయి.టైటిల్ కార్డ్స్‌తోనే ప్రభాస్ వాయిస్‌తో కళింగ యుద్ధ నేపథ్యాన్ని.. తొమ్మిది గ్రంథాలకి ఉన్న విశిష్ఠతను, శక్తిని పరిచయం చేసిన తీరు ప్రేక్షకులకు ఓ సర్‌ప్రైజ్ ఎలిమెంట్. దీంతో కథ మొదలైన దగ్గరి నుంచే ప్రేక్షకుడు దానితో కలిసి ప్రయాణం చేయడం ప్రారంభిస్తాడు. ఆ తర్వాత ఒకవైపు అంబిక.. మరోవైపు మహావీర్ లామా పాత్రల్ని తెరపైకి తెచ్చి.. వాళ్ల లక్ష్యాల్ని.. వారివల్ల కథలో సంఘర్షణ ఎలా పుట్టనుందన్నది రుచి చూపించారు. ఇక లామా నుంచి ఎదురు కానున్న ముప్పు అడ్డుకునేందుకు అంబిక బిడ్డను వెతికి తీసుకొచ్చేందుకు కథానాయిక సిద్ధమవ్వడం.. ఈ క్రమంలో చార్మినార్ కుర్రాడిగా హీరో తెరకు పరిచయమైన తీరు.. ఈ మధ్యలో వచ్చే యాక్షన్ సీక్వెన్స్ అలరిస్తాయి. హీరో ఎప్పుడైతే తన జన్మ రహస్యాన్ని.. తల్లి సంకల్పాన్ని తెలుసుకుని మిరాయ్ అస్త్రాన్ని సాధించేందుకు ప్రయాణం ప్రారంభిస్తాడో అక్కడి నుంచే కథ మరింత రసవత్తరంగా మారుతుంది. ఈ క్రమంలో కళ్లు చెదిరేలా సంపాతి ఎపిసోడ్‌తో విరామ సన్నివేశాల్ని తీర్చిదిద్దుకున్న విధానం ప్రేక్షకుల్ని థ్రిల్ చేస్తుంది.మిరాయ్ వేద చేతికి వచ్చాక అతను యోధాగా ఎలా మారాడు.. తల్లి జాడను వెతుక్కుంటూ వెళ్లిన ప్రయాణంలో అతను తెలుసుకున్న నిజమేంటి? ఆమె తొమ్మిదో గ్రంథాన్ని దాచి పెట్టిన ప్రాంతాన్ని అతనెలా కనిపెట్టాడు? అక్కడికి ఎలా చేరుకున్నాడు? ఆ గ్రంథం కోసం మహావీర్ లామాకు వేదకు మధ్య ఎలాంటి పోరు సాగిందన్నది ద్వితీయార్థానికి కీలకం. వీటిలో వేద మిరాయ్ శక్తిని అర్థం చేసుకుని.. దాన్ని తన అస్త్రంగా చేసుకుని యోధగా మారడం.. ఈ క్రమంలో దాని సాయంతో మహావీర్ లామా గ్యాంగ్‌ను చితక్కొటడం థియేటర్లో ప్రేక్షకులకు మంచి కిక్ ఇస్తుంది. మహావీర్ లామాగా మనోజ్ విలనిజం.. తన లుక్, స్క్రీన్ ప్రజెన్స్ చక్కగా కుదిరాయి. అయితే ఆ పాత్ర గతాన్ని ఇంకాస్త శక్తిమంతంగా తీర్చిదిద్దాల్సింది. హీరో తల్లిగా అంబిక పాత్రలో శ్రియ ఆకట్టుకుంటుంది. కథలో ఎంతో ప్రాధాన్యమున్న పాత్ర ఆమెది. జగపతిబాబు, జయరామ్ పాత్రల పరిధి చిన్నదే అయినా కథలో ప్రాముఖ్యత ఉంది. రితికా హీరోకి దారి చూపే పాత్రగా కనిపించింది.



